www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545


# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం          తెలుగు దినపత్రిక

సంపుటి - 3   సంచిక -36   మంగళవారం 6 మే 2025   ఎడిటర్ : మారేపల్లి అశోక్   పేజిలు -6   వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# రాజకీయ ఉచ్చులో సమిధలు కావద్దు..!

## ఉద్యోగ సంఘాల సమ్మె ప్రకటనలపై సిఎం రేవంత్

- రూపాయి అప్పుకూడా పుట్టని పరిస్థితి
- సమరం కాదు..సంయమనం కావాలి
- మీకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నాం
- కలసి పని చేస్తేనే తెలంగాణ బలపడుతుంది

ఖజానా అంతంతమాత్రంగానే ఉన్నా..ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నామని, అందుకు ఉద్యోగులు సమరం చేస్తారా?
- సిఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్,, **మే 5 ప్రజావినికిడి:** ఖజానా అంతంతమాత్రంగానే ఉన్నా..ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నామని, అందుకు ఉద్యోగులు సమరం చేస్తారా అని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వంపై సమరమే అంటూ ఉద్యోగ సంఘాలు ప్రకటించడంపై సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా సమరం చేస్తారని ప్రశ్నించారు. తనను కోసినా సరే.. వచ్చిన ఆదాయానికి మించి ఖర్చు చేయలేనని సీఎం స్పష్టం చేశారు. ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన తీవ్ర ఆవేదనతో మాట్లాడారు. ఇక సమరమే అని ఉద్యోగ సంఘాలు ప్రకటిస్తున్నాయి. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా? మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా?. కొన్ని రాజకీయ పార్టీలు మాపై ఆరోపణలు చేస్తున్నాయి. ఉచిత విద్యుత్ పేరుతో విద్యుత్ బకాయిలు పెట్టి వెళ్లారు. ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదు.. మనమంతా కలిస్తేనే ప్రభుత్వం. మనం పాలకులం కాదు.. సేవకులం. ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే సమరం అంటున్నాయి. ప్రజలు కష్టాల్లో ఉంటే అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాలపై లేదా.. సమస్య ఉంటే చర్చించుకుందాని ఉద్యోగ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా అని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయి.

**మిగతాది 2లో...**

# మాక్ డ్రిల్స్ నిర్వహించండి

- రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం సూచన
- పహల్గామ్ దాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తం
- భద్రతా సంసిద్ధతను సమీక్షించాలని రాష్ట్రాలకు సూచన
- పౌరులకు అత్యవసర స్పందనపై అవగాహన కల్పించాలని స్పష్టీకరణ



పహల్గామ్‌లో ఇటీవల చోటు చేసుకున్న ఉగ్రవాద దాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. దేశవ్యాప్తంగా భద్రతా సంసిద్ధతను సమీక్షించి, పటిష్టం చేసే దిశగా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు అప్రమత్తంగా ఉండాలని, భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేయాలని సూచించింది. భద్రతా పరమైన సంసిద్ధతను పరీక్షించేందుకు వీలుగా ఈ బుధవారం ప్రత్యేకంగా మాక్ డ్రిల్స్ నిర్వహించాలని కేంద్రం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కీలక సూచనలు జారీ చేసింది. అంతేకాకుండా, ఈ మాక్ డ్రిల్స్ సందర్భంగా భద్రతా సన్నద్ధతపై సాధారణ పౌరులకు కూడా అవగాహన కల్పించాలని కేంద్రం స్పష్టం చేసింది. ఏదైనా ఊహించని, అత్యవసర పరిస్థితి తలెత్తితే ఏ విధంగా స్పందించాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే దానిపై ప్రజలకు తెలియజేయాలని సూచించింది.

# తెలంగాణ దివాలా తీయలేదు

- మేధోపరంగా, నైతికంగా కాంగ్రెస్ దివాలా తీసింది
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్
- నేడు మ.12 గంటలకు రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై
- కెటిఆర్ మీడియా సమావేశం



హైదరాబాద్ , **మే 5 ప్రజావినికిడి:** రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. రాష్ట్రం దివాలా తీయలేదు మిస్టర్ 'చీఫ్ మినిస్టర్' అంటూ ట్వీట్ చేశారు. నిజానికి మేధోపరంగా దివాలా తీసింది, నైతికంగా దిగజారింది మీరూ, మీ అవినీతి కాంగ్రెస్ పార్టీయే అంటూ ఘాటుగా విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు మీడియా సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు కెటిఆర్ తెలిపారు.



# తెలంగాణ రూపురేఖలు మార్చేస్తాం..

## రూ. 2 లక్షల కోట్ల హైవే ప్రాజెక్టులు: కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ


## తెలంగాణలో రూ.2 లక్షల కోట్ల హైవే పనులు: గడ్కరీ

హైదరాబాద్ , **మే 5 ప్రజావినికిడి:** రాబోయే మూడు, నాలుగేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో సుమారు రూ. 2 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులను చేపట్టనున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సోమవారం ప్రకటించారు. ఈ భారీ ప్రాజెక్టులతో తెలంగాణ రూపురేఖలు సంపూర్ణంగా మారిపోతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్‌లో రూ. 3,900 కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.

మిగతా 2లో

# రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో భూకంపం

కొన్ని సెకన్ల పాటు భూప్రకంపనలు
రిక్టర్ స్కేలుపై 3.8 గా నమోదు
భయాందోళనలతో పరుగులు తీసిన ప్రజలు




2లో

# నేటి అర్ధరాత్రి నుంచి ఆర్‌టిసి సమ్మె

## డిపోలకే పరిమితం కానున్న బస్సులు - రెండుగా చీలిన జెఏసిలు

హైదరాబాద్ :, **మే 5 ప్రజావినికిడి:** తమ సమస్యల పరిష్కారం కోసం ఆర్‌టిసి కార్మికులు సమ్మెకు సన్నద్ధమయ్యారు. మంగళవారం అర్ధరాత్రి నుండి సమ్మెలోకి వెళ్తున్నారు. దీంతో మే 7వ తేదీ నుండి రాష్ట్రంలో బస్సులు డిపోలకే పరిమితం కానున్నాయి. అయితే అశ్వత్థామ రెడ్డి నేతృత్వంలోని ఆర్‌టిసి జెఎసి సమ్మెకు దూరంగా ఉంది. దీంతో ఆర్‌టిసి సంఘాలు రెండు జెఏసీలుగా చీలి పోయాయి. వెంకన్న నేతృత్వంలోని ఆర్‌టిసి జెఎసి సమ్మె నోటీసు ఇచ్చి 7 నుండి సమ్మెకు వళు తుండగా అశ్వత్థామ రెడ్డి నేతృత్వంలోని జెఎసి సమ్మెకు దూరంగా ఉంటూ విధులకు హాజరవుతోంది. అశ్వత్థామరెడ్డి జెఎసిలో ఎన్ఎంయు, కార్మిక సంఘ్, ఎస్‌టిఎంయు సంఘాలు సమ్మెకు దూరంగా ఉన్నాయి.లవెంకన్న చైర్మన్‌గా ఉన్న జెఎసిలో ఎంప్లాయీస్ యూనియన్, టిజెఎంయు, టిఎంయు, ఎన్ఎంయు, బికెయు, బిడబ్లుయు, కెపి సంఘాలు సమ్మెలో పాల్గొంటున్నాయి. అశ్వత్థామ రెడ్డి జెఎసికి కార్మిక మద్దతు లేదని, ప్రభుత్వం, ఆర్‌టిసి యాజమాన్యం సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి వారిని




ఉసిగొల్పుతోందని వెంకన్న అన్నారు. సమ్మె పూర్తిగా విజయవంతం అవుతుందని పేర్కొన్నానరు. తాము ఇదివరకే సమ్మె నోటీసు ఇచ్చామని, అశ్వత్థామ రెడ్డి వర్గం సమ్మె నోటీసు ఇవ్వలేదని ఆయనన్నారు. తాము సమ్మె నోటీసు ఇచ్చినా ప్రభుత్వం నుండి చర్చలకు పిలుపు రాలేదని, గత్యంతరం లేక సమ్మెలోకి వెళ్ళాల్సి వస్తోందని వెంకన్న అన్నారు.

# మిస్‌వరల్డ్ పోటీలకు కట్టుదిట్టమైన భద్రత

ఎక్కడా లోపం రాకుండా పటిష్ట ఏర్పాట్లు
మే10నుంచి 31 వరకు పోటీలపై ప్రత్యేక చర్యలు
చారిత్రక ప్రాంతాల్లో పర్యటించే వారికి సదుపాయాలు
అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్



2లో

# నక్సల్స్‌తో చర్చల ప్రసక్తి లేదు

## తుపాకీ చేతపట్టిన వారితో చర్చలేమిటి

## కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టీకరణ



**పెద్దపల్లి , మే 5 ప్రజావినికిడి:** మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదనే విషయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ మరోసారి స్పష్టం చేశారు. ఈ మేరకు రామగుండంలో బండి సంజయ్ మాట్లాడుతూ.. తుపాకీ చేతపట్టి అమాయకులను చంపుతుంటే చర్చలేంటని సంజయ్ ప్రశ్నించారు. ఆ చావులకు మీరేం సమాధానం చెబుతారంటూ బండి సంజయ్ ఎదురు ప్రశ్నించారు. కాంగ్రెస్ రెండు నాల్కల ధోరణి ప్రదర్శిస్తోంది. మావోయిస్టులు దశాబ్దాలుగా అమాయకులను కాల్చి చంపిన సంగతి గుర్తు లేదా?, మావోయిస్టుల సానుభూతి పరులు సాధించిందేంటని అన్నారు. వారిపై నిషేధం విధించింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని అన్నారు. మావోయిస్టులు ఎవరున్నా తుపాకీ వీడి లొంగిపోవాల్సిందే.. జన జీవన స్రవంతిలో కలవాల్సిందే. పౌర హక్కుల సంఘం నేతలారా.. నక్సల్స్ నచ్చజెప్పండని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఇక తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది కులగణన కానేకాదన్నారు. కేవలం సర్వే మాత్రమే జరిగిందన్నారు. ఇక్కడ బీసీలకు తీవ్రమైన అన్యాయం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేసింది కులగణన కానేకాదన్నారు. ప్రతి ఇంటికి కచ్చితంగా వెళ్లి నిర్వహించేది కులగణన అని అన్నారు. జనగణన మాదిరిగానే మోదీ ప్రభుత్వం కులగణన చేస్తుందన్నారు. బీసీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతామన్నారు బండి సంజయ్.

# గవర్నర్ తో బిసి సంఘాల భేటీ


## బిసి రిజర్వేషన్ల బిల్లు ఆమోదించినందుకు గవర్నర్ కు ధన్యవాదాలు



**హైదరాబాద్ , మే 5 ప్రజావినికిడి:** : బిసి సంఘాల నేతలు సోమవారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను రాజ్‌భవన్‌లో కలిశారు. అసెంబ్లీ ఆమోదించిన బిసి రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపినందుకు గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలోని బిసి సంఘాల ప్రతినిధుల బృందం గవర్నర్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో జరిగిన కులగనణ, అసెంబ్లీలో బిసి రిజర్వేషన్లపై ఏకగ్రీవంగా చేసిన బిసి బిల్లు, ఇటీవల కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా జనాభా లెక్కలలో సమగ్ర కులగణను చేపట్టాలని నిర్ణయించడం తదితర అంశాలపై గవర్నర్‌తో జరిగిన భేటీలో ప్రధానంగా చర్చకు వచ్చినట్లు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా వెల్లడించారు. జాతీయ స్థాయిలో కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించాడాన్ని అభినందిస్తూ ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర క్యాబినెట్ గవర్నర్ ద్వారా బిసి ప్రతినిధుల బృందం ధన్యవాదాలు తెలిపినట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో బిసి ఉద్యమం రోజురోజుకు బలపడుతున్న క్రమంలో కేంద్ర ప్రభుత్వంతో గవర్నర్ తమ విశిష్ట అధికారాలను ఉపయోగించి 42 బిసి రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందేలా, దేశంలోని సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితిని ఎత్తివేసేలా, కేంద్రంలో ఓబిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేసినట్లు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. గవర్నర్‌ని కలిసిన ప్రతినిది బృందంలో బిసి కుల సంఘాల జెఎసి చైర్మన్ కుందారం గణేష్ చారి, కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, బిసి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, బిసి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్ తదితరులు ఉన్నారు. ఇబిసి సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు వల్లపు రెడ్డి రవీందర్ రెడ్డి నేతృత్వంలో ప్రతినిధి బృందం గవర్నర్‌ను కలిసి అగ్రవర్ణ పేదల అభ్యున్నతికి ఇబిసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరింది. రాష్ట్రంలో అగ్రకులాల్లో 90 శాతం కుటుంబాలు పేదరికంలో మగ్గుతూ దారిద్రంలో జీవిస్తున్నారని ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి తెలిపారు. రెడ్లు, ఆర్యవైశ్యులు, బ్రహ్మణులు, క్షత్రీయులు, కమ్మ, వెలమ, ముస్లిం, బలిజ, ఒంటరి, తెలగ తదితర కులాలకు చెందిన వారు కూడు, గుడ్డ, గూడు లేకుండా ఎంతో మంది జీవిస్తున్నారని తెలిపారు. వారి సంక్షేమం కోసం రూ.10 వేల కోట్లు కేటాయించాలన్నారు.

# రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో స్వల్ప భూకంపం

**హైదరాబాద్, మే 5 ప్రజావినికిడి:**




రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భూమి కంపించింది. పలు ప్రాంతాలలో కొన్ని సెనక్ల పాటు భూప్రకంపనలు సంభవించాయి. కొమురంభీం ఆసిబాద్ జిల్లా గోలేటి సమీపంలో పులికుంట కేంద్రంగా సోమవారం సాయంత్రం 6 గంటల 50 నిమిషాలకు భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 3.8 గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజి అధికారులు పేర్కొన్నారు. మంచిర్యాల, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్, కరీంనగర్ జిల్లా వేములవాడ, గంగాధర, చొప్పదండి, రామడుగు, నిజాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి, మోర్తాడ్, సిరికొండ మండలాల్లో భూమి 2 సెకన్ల పాటు కంపించింది. మరోవైపు నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, కడెం, లక్ష్మణచందా, జన్నారం మండలాల్లో 2 నుంచి 5 సెకన్ల పాటు భూ ప్రకంపనలు సంభవించాయి.అనూహ్య పరిణామాలతో హడలెత్తిన ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలో భూ ప్రకంపనలతో పల్లె అర్జున్ అనే రైతు ఇల్లు కూలిపోగా, ఆ సమయంలో ఇంట్లో ఉన్న ఆయన కుటుంబ సభ్యులు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. దాంతో వారు పెను ప్రమాదం నుండి సురక్షితంగా బయటపడ్డారు. కాగా, ఇటీవల రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో భూమి కంపించిన విషయం తెలిసిందే. ఆ సమయంలోనే మరోసారి భూకంపం వచ్చే అవకాశం ఉందని నిపుణులు హచ్చరికలు జారీ చేశారు. తమ పరిశోధనల ఆధారంగా తెలంగాణలో రామగుండంతో పాటు పలు సమీప ప్రాంతాల్లో భారీ భూకంపం సంభవించే ప్రమాదం ఉందని, ఆ ప్రకంపనలు హైదరాబాద్, వరంగల్, అమరావతి వరకు చేరే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన మండలం గోలేటి గ్రామ పరిసర ప్రాంతాలను జాతీయ భూకంప కేంద్రంగా ఎన్‌సిఎస్ నిర్ధారించింది.

# తెలంగాణ రూపురేఖలు మార్చేస్తాం..

(మొదటి పేజీ తరువాయి)



ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు రూ. లక్ష కోట్ల విలువైన కొత్త గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే హైవే ప్రాజెక్టుల పనులు చురుకుగా సాగుతున్నాయని గడ్కరీ వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గణనీయంగా పుంజుకుంటుందని, యువతకు ఉపాధి అవకాశాలు భారీగా పెరుగుతాయని, రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. రద్దీ తగ్గడం, తక్కువ ఖర్చుతో ప్రయాణం సాధ్యపడటం, లాజిస్టిక్స్ సామర్థ్యం పెరగడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని, తద్వారా రాష్ట్ర మౌలిక సదుపాయాల రంగంలో ఇదో కీలక ముందడుగు అవుతుందని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని గడ్కరీ స్పష్టం చేశారు.

2014లో తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించే నాటికి తెలంగాణలో జాతీయ రహదారుల పొడవు 2,511 కిలోమీటర్లు ఉండగా, ప్రస్తుతం అది దాదాపు రెట్టింపై 5,000 కిలోమీటర్లకు చేరిందని గడ్కరీ గుర్తుచేశారు. "తెలంగాణలో ఇప్పటికే రూ. 1.5 లక్షల కోట్ల పనులు పూర్తిచేశాం. కానీ ఇది ఆరంభం మాత్రమే. రాబోయే 3-4 ఏళ్లలో మరో రూ. 2 లక్షల కోట్ల విలువైన పనులు చేపడతాం. ఇవి కచ్చితంగా తెలంగాణ రూపురేఖలను మారుస్తాయని నేను విశ్వసిస్తున్నాను," అని ఆయన అన్నారు.

రాష్ట్రంలో చేపట్టిన కొన్ని కీలక గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే ప్రాజెక్టుల వివరాలను గడ్కరీ తెలియజేశారు:

ఇండోర్-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌వే: రూ. 17,000 కోట్లతో 770 కి.మీ.ల ఈ ప్రాజెక్టులో తెలంగాణ పరిధిలో 136 కి.మీ. ఉంటుంది. రాష్ట్రంలోని పనులకు (రూ. 4,500 కోట్లు) నూరు శాతం అనుమతులు పూర్తయ్యాయని, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి జిల్లాల గుండా వెళ్లే ఈ మార్గం మార్చి 2026 నాటికి పూర్తవుతుందని తెలిపారు. దీనివల్ల ఇండోర్-హైదరాబాద్ ప్రయాణ సమయం 20 గంటల నుంచి 10 గంటలకు తగ్గుతుంది.సూరత్-చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే: 1,100 కి.మీ.ల ఈ మార్గం తెలంగాణ మీదుగా కూడా వెళ్తుందని, ఇది ఉత్తర-దక్షిణాలను కలుపుతూ కశ్మీర్ నుంచి కన్యాకుమారి కలను నెరవేరుస్తుందని అన్నారు. వచ్చే ఏడాది ఇది పూర్తవుతుందని, తెలంగాణలో 78 కి.మీ. మేర (పొరుగున ఉన్న కర్నూలును కలుపుతూ) ఉంటుందని చెప్పారు. దీనివల్ల సూరత్-చెన్నై మధ్య దూరం 300 కి.మీ., ప్రయాణ సమయం 28 గంటల నుంచి 17 గంటలకు తగ్గుతుంది.సూర్యాపేట-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే: హైదరాబాద్-విశాఖపట్నం కారిడార్‌లో భాగంగా రూ. 8,000 కోట్లతో 221 కి.మీ.ల ఈ ప్రాజెక్టును చేపట్టారు. ఇందులో 164 కి.మీ. తెలంగాణలోని సూర్యాపేట, ఖమ్మం జిల్లాల గుండా వెళు‌ంది. దీనితో హైదరాబాద్-విశాఖ ప్రయాణ సమయం 12 గంటల నుంచి 6 గంటలకు తగ్గుతుంది.

నాగ్‌పూర్-విజయవాడ ఎక్స్‌ప్రెస్‌వే: రూ. 16,000 కోట్లతో 565 కి.మీ.ల ఈ ప్రాజెక్టులో 401 కి.మీ. (రూ. 13,328 కోట్లు) తెలంగాణలోనే ఉంటుంది. ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల మీదుగా వెళ్లే ఈ మార్గం నాగ్‌పూర్-విజయవాడ మధ్య దూరాన్ని 175 కి.మీ., ప్రయాణ సమయాన్ని 13 గంటల నుంచి 6 గంటలకు తగ్గిస్తుంది. హైదరాబాద్-పనాజీ కారిడార్: రూ. 20,000 కోట్లతో 563 కి.మీ.ల ఈ ప్రాజెక్టులో 90 కి.మీ. తెలంగాణలోని మహబూబ్‌నగర్, జడ్చర్ల మీదుగా వెళ్లి జాతీయ రహదారి 44ను కలుస్తుంది. ఇది హైదరాబాద్-పనాజీ ప్రయాణ సమయాన్ని 15 గంటల నుంచి 7 గంటలకు తగ్గిస్తుంది. వీటితో పాటు భద్రాచలం, బాసర, మేడారం వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానించనున్నట్లు తెలిపారు. జగిత్యాల-కరీంనగర్ హైవే విస్తరణ పనులను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టులతో తెలంగాణ-మహారాష్ట్ర మధ్య రోడ్డు రవాణా మరింత సులభతరం కానుందని అన్నారు.కొమరం భీమ్ ఆసిఫాబాద్, పక్కనున్న జిల్లాల వెనుకబాటుతనాన్ని ప్రస్తావించిన గడ్కరీ, వాటి అభివృద్ధికి నీరు, విద్యుత్, రవాణా, మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతంలో (రైతుల ఆత్మహత్యలు అధికంగా ఉన్న చోట) తాను చేపట్టిన నీటి సంరక్షణ పనులను గుర్తుచేస్తూ, తెలంగాణలోని డ్యామ్‌లు, నీటి వనరుల పూడికను ఉచితంగా తీసి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడంలో సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.

పర్యావరణ పరిరక్షణ, రవాణా ఖర్చు తగ్గింపు లక్ష్యంగా పెట్రోల్ వాహనాలకు బదులుగా ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూచించారు. విద్యుత్ వాహనాల వినియోగం పెరిగితే రవాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుందని నితిన్ గడ్కరీ తెలిపారు.ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ ఉచ్చులో సమిధలు కావద్దు..!

(మొదటి పేజీ తరువాయి)

వారి కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దన్నారు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుంది. ఉద్యోగ సంఘాలు బాధ్యత మరిస్తే సమాజం సహించదు. అప్పులు పుట్టినా ఏదైనా చేయొచ్చు. కానీ, ఎక్కడా అప్పు పుట్టట్లేదు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది.. స్వీయ నియంత్రణే పరిష్కారం. ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబం పరువును బజారున పడేయొద్దు. ఇప్పుడు కావాల్సింది సమరం కాదు.. సమయస్ఫూర్తి, సంయమనం. తెలంగాణను మళ్లీ కోతుల గుంపునకు అప్పగించొద్దు. నాతో కలిసి రండి.. తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్దామని రేవంత్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం హయాం లో సమయానికి జీతాలు రాకున్న నోరు విప్పలేదు.. ఇప్పుడు వాళ్ల అడగకముందే జీతాలు ఇస్తోన్న సమరం చేస్తామంటున్నారని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని కొన్ని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయని.. రాజకీయ పార్టీల కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దని సూచించారు. రాష్ట్రం పూర్తిగా దివాలా తీసిన స్థితిలో ఉందని.. ఒక్కరూపాయి కూడా అప్పు పుట్టడం లేదని.. బ్యాంకులకు వెళితే దొంగలను చూసినట్లు- చూస్తున్నారని అన్నారు. అణాపైసా చిక్కడం లేదని.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని చెప్పినా ఎవరూ నమ్మడం లేదన్నారు. కనీసం గ్రామాల్లో రోడ్లు వేయాలనే పరిస్థితి నెలకొందని.. స్వీయ నియంత్రణ మాత్రమే దీనికి పరిష్కారమని తెలిపారు. సరిహద్దుల్లో సైనికుల్లా తెలంగాణ పోలీసులు రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయి కాబట్టే.. తెలంగాణ రాష్ట్రం ప్రపంచస్థాయి పెట్టు-బడులను ఆకర్శించగలుగుతోందన్నారు. విధినిర్వహణలో చనిపోయిన పోలీసుల కుటు-ంబాలకు భరోసా ఇస్తున్నామని చెప్పారు. విధినిర్వహణలో మరణించిన ఐపీఎస్‌ల కుటుంబాలకు రూ.2 కోట్లు-, అదనపు ఎస్పీ, ఎస్పీ కుటుంబాలకు రూ. కోటిన్నర ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. నేరం జరగకుండా నియంత్రించే బాధ్యత పోలీసులపై ఉందని చెప్పారు.

# మిస్‌వరల్డ్ పోటీలకు కట్టుదిట్టమైన భద్రత

### ఎక్కడా లోపం రాకుండా పటిష్ట ఏర్పాట్లు

### మే10నుంచి 31 వరకు పోటీలపై ప్రత్యేక చర్యలు

### చారిత్రక ప్రాంతాల్లో పర్యటించే వారికి సదుపాయాలు

### అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్



**హైదరాబాద్ , మే 5 ప్రజావినికిడి:** మిస్ వరల్డ్ 2025 పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రపంచ వ్యాప్తంగా 116 దేశాలకు చెందిన యువతులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా వారికి ఆతిథ్యమివ్వాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.మే 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే ప్రపంచస్థాయి పోటీల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు- చేయాలని పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు. తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటా పరిచయం చేసేందుకు ఉపయోగపడే మిస్ వరల్డ్ 2025 వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని అన్నారు. పోటీదారులతో పాటు దేశ విదేశాల నుంచి ఈవెంట్ కవరేజీకి దాదాపు 3000 మంది మీడియా ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. వివిధ దేశాల నుంచి పోటీలకు వచ్చే వారిని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో స్వాగతించాలని, పోటీలు పూర్తయ్యేంత వరకు ఎక్కడా చిన్న పొరపాటు లేకుండా ఏర్పాట్లు ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను హెచ్చరించారు. పర్యాటక శాఖతో పాటు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, అధికారులు అంతా సమర్థంగా తమకు అప్పగించిన బాధ్యతలు నిర్వహించాలని ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సీఎంతో పాటు మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, డీజీపీ జితేందర్, సిటీ- పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు, ఏడీజీపీ స్టీఫెన్ రవీంద్రతో పాటు అన్ని విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మే 10 నుంచి 31వ తేదీ వరకు వరుసగా జరిగే కార్యక్రమాల షెడ్యూలుకు అనుగుణంగా భద్రతా ఏర్పాట్లు- చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రతి కార్యక్రమానికి ఒక నోడల్ ఆఫీసర్ ను నియమించాలని సూచించారు. మే 10వ తేదీన సాయంత్రం హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ ప్రారంభోత్సవం నుంచి 31వ తేదీన జరిగే గ్రాండ్ ఫినాలే వరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని చార్మినార్, లాడ్ బజార్‌తో పాటు- తెలంగాణ తల్లి, సెక్రెటేరియట్ తోపాటు- రాష్ట్రంలోని పలు పర్యాటక ప్రాంతాలను మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించనున్న నేపథ్యంలో అవసరమైన రవాణా, వసతులు కల్పించాలన్నారు. అక్కడ భద్రత కట్టు-దిట్టంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అనుకోని అవాంఛనీయ పరిస్థితులు తలెత్తినా వాటిని అధిగమించే ప్రత్యామ్నాయ ప్రణాళికలను అధికారులు రూపొందించుకోవాలని ఆదేశించారు. మహిళా సాధికారతను చాటిచెప్పేలా రాష్ట్రంలో ఐకేపీ మహిళలు నిర్వహిస్తున్న డ్వాక్రా బజార్ సందర్శనతో పాటు, ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ సెమీఫైనల్స్ తిలకించేందుకు అవసరమైన ఏర్పాట్లు- చేయాలన్నారు. హైదరాబాద్ లో మిస్ వరల్డ్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా తగిన ముందస్తు ఏర్పాట్లు- చేసుకోవాలని, ఈదురు గాలులు, వర్షాలు వచ్చినా గ్రేటర్ సిటీ- పరిధిలో ఇబ్బందులు తలెత్తకుండా జీహెచ్ఎంసీతో పాటు- హైడ్రా విభాగాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మిస్ వరల్డ్ కు వచ్చే విదేశీ అతిథులు బస చేసే హోటళ్లతో పాటు- గచ్చిబౌలి స్టేడియం, చార్మినార్, లాడ్ బజార్, చౌమహల్లా ప్యాలెస్, సెక్రెటేరియట్ పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రజా ప్రతినిధులతో పాటు- వివిధ రంగాల్లో ప్రముఖులను ప్రభుత్వం తరపున మిస్ వరల్డ్ 2025 ప్రారంభోత్సవానికి ఆహ్వానించాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాలు, బీసీ, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు, కస్తూరిబా పాఠశాలలకు చెందిన విద్యార్థులను కూడా ఒకరోజు మిస్ వరల్డ్ వేడుకలు చూపించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు- చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వేడుకలు జరిగే రోజుల్లో హైదరాబాద్ అంతటా మిస్ వరల్డ్ సందడి కనిపించేలా తోరణాలు, లైటింగ్, హోర్డింగ్ లతో పాటు- సిటీ-లోని ముఖ్యమైన జంక్షన్లు, చారిత్రక ప్రదేశాలను అందంగా అలంకరించాలని అన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 6 మే 2025

# సొమ్ము కేంద్ర ప్రభుత్వనిధి.. ఆర్భాటం రేవంత్ ప్రభుత్వానిది..

### షాద్ నగర్ మున్సిపాలిటీలో గల 9,14,25,27, వార్డులలోని రేషన్ షాపులను సందర్శించిన షాద్ నగర్ బిజెపి మున్సిపల్ నాయకులు..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** పట్టణ అధ్యక్షుడు కే హరి భూషణ్ పటేల్ ఆధ్వర్యంలో రేషన్ షాపులలో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో గడిచిన ఐదు సంవత్సరాలుగా ఉచిత రేషన్ బియ్యం ఇస్తూ రాబోయే మరో ఐదేళ్లపాటు ఉచిత రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయాలని సంకల్పించిన సందర్భంగా షాపుల వద్ద నరేంద్ర మోడీ చిత్రపటంతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించి మరి అలాగే లబ్ధిదారులతో మాట్లాడి రేషన్ షాపుల వద్ద సక్రమంగా డీలర్ తూకం సరైన విధానంలో ఇస్తున్నారా లేదా అని చెక్ చేసి ప్రతి ఒక్క లబ్ధిదారుడు తమకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రేషన్ బియ్యాన్ని మీరు వేలిముద్ర వేసే క్రమంలో వచ్చే స్లిప్ పై కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ దానికి తోడు రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఇస్తుంది అనేది గమనించుకొని రాబోవు రోజులను బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో వికసిత్ భ రత్ లక్ష్యంగా స్థానిక సంస్థలతో పాటు రాబోవు ఎలక్షన్లు ఏవైనా కూడా భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టి గెలిపించవలసిందిగా లబ్ధిదారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ మల్చల మురళి బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ప్యాట అశోక్,వంశీకృష్ణ,జిల్లా కౌన్సిల్ మెంబర్ బోయ కురుమయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం రుషికేశ్, ఉపాధ్యక్షుడు మల్చలం రాము, ప్రధాన కార్యదర్శి జంబుల నరసింహా, మధు,అంజి,మహేష్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# పెద్ద అంబర్ పేట్ సబ్ రిజిస్ట్రార్ పై దాడిని ఖండిస్తున్నాం..

### దోషులను కఠినంగా శిక్షించాలి -టీఎన్జీవో కేంద్ర సంఘం..



**ప్రజావినికిడి, (నాంపల్లి):** విధినిర్వహణలో ఉన్న పెద్ద అంబర్ పేట్ సబ్ రిజిస్ట్రార్ ఎల్. రవీందర్ పైన సోమవారం రోజు శ్రీనివాస్ యాదవ్ అనే వ్యక్తి దుర్భాశలాడుతూ, పాశవికంగా దాడి చేసి అగౌరవ పరిచిన సంఘటనను టీఎన్జీవో కేంద్ర సంఘం తీవ్రంగా ఖండించింది.సదరు వ్యక్తికి అభ్యంతరాలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలి కానీ దాడులు చేయడం సభ్య సమాజం హరించదని టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, ఎస్.ఎం.హుస్సేని ముజీబ్ లు రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిపార్ట్మెంట్ అదనపు ఇన్స్పెక్టర్ జనరల్ వెంకట రాజేష్ ను కలిసి చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించి విజ్ఞప్తి చేశారు.మంగళవారం రోజు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ను కలిసి కంప్లైంట్ చేస్తున్నట్లు తెలిపారు.వెంటనే దోషిని అరెస్ట్ చేసి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈకార్యక్రమం లో టీఎన్జీవో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణ గౌడ్, శ్రీనివాస గౌడ్,గోవర్ధన్ రెడ్డి,హైదరాబాద్ సిటీ అధ్యక్షులు కట్కూరి శ్రీకాంత్, అవుట్సోర్సింగ్ ఉద్యోగుల నాయకుడు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.ద

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన మాజీ ఎంపీటీసీలు..




**ప్రజావినికిడి, (నందిగామ):** నందిగామ మండలం కన్హ శాతివనం లో జరిగిన బయోచార్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, పరిశ్రమలు అదేవిధంగా వాణిజ్యం అలాగే శాసనసభ వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబును సోమవారం నందిగామ మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ,దేపల్లె కుమార్ గౌడ్ లు కలిసి బోకే అందజేసి స్వాగతం పలికారు. మంత్రి వెంట ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పలువురు కాంగ్రెస్ నాయకులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

# నాగోల్ డివిజన్ కు నిధులు మంజూరు చేయాలని వినతి...



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**సోమవారం రోజు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని కలిసి నాగోల్ డివిజన్ కు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేసిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్నాగోల్ డివిజన్ పరిధిలోని రాక్ టౌన్ కాలనీ,సర్వే నంబర్ – 58,బాలాజీనగర్ కాలనీ,చాణక్యపురి కాలనీ,అప్కో కాలనీ ఈ కాలనీలలో కమ్యూనిటీ హాల్స్ లేక కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారు.అలాగే కొన్ని కాలనీ లో కమ్యూనిటీ హాల్స్ కట్టి మధ్యలోనే వదిలేశారు.కాలనీలో ఏదైనా కాలనీ మీటింగ్స్ కానీ,ఉత్సవాలు,చేసుకొందాం అన్న కమ్యూనిటీ హాల్స్ లేవు.కావున నాగోల్ డివిజన్ లో కమ్యూనిటీ హాల్స్ కి తొందరగా నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. నాగోల్ స్మశాన వాటిక మన్సూరబాద్ స్మశాన వాటిక లో మహిళలకు టాయిలెట్స్ లేక ఇబ్బందిగా ఉన్నది, వాటికి కూడా నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది వారు సానుకూలంగా స్పందించి వెంటనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.అనంతరం వారికి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర మహిళా కార్యదర్శిగా స్వర్ణలత నియామకం..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):మే 5**
అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర మహిళా కార్యదర్శి గా కర్ణకంటి స్వర్ణలతను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాదం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులకి కృతజ్ఞతలు తెలిపారు. ఈరోజు నుండి సంఘ బాధ్యతలు చేపడుతూ జాతి కోసం నిరంతరం కష్టపడతానని తెలిపారు.విశ్వకర్మల అభివృద్ధి కోసం అఖిల భారత విశ్వకర్మ మహాసభ వేదికగా తెలంగాణలో ఉన్న విశ్వకర్మలు అందరూ ఏకమై జాతి అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని కౌలే జగన్నాధం పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి,రాష్ట్ర కోశాధికారి ఆవంచి మురళి,రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల సతీష్ చారి, ఉపాధ్యక్షులు కాసోజు శ్రీనివాస చారి, లీగల్ అడ్వైజర్ భాస్కరా చారి,యువజన నాయకుడు కౌలే అభిషేక్,రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు బోనాల ఇందిర, కార్యదర్శి ఇంద్రాల అశ్విని,తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి కార్యాలయంలో జిఎం బలరామ్ నీ కలిసిన

# కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్..

ప్రజావినికిడి,(కొత్తపేట):
సోమవారం ఈరోజు జలమండలి కార్యాలయంలో జిఎం బలరామ్ నీ కలిసిన కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్,డివిజన్ లో వున్నటువంటి డ్రైనేజ్ సమస్యలను వివరించారు.కొత్తపేట డివిజన్ లో శ్రీ శంకర్ కాలనీ,భరత్ నగర్ ఫేస్ 2,శివగంగ కాలనీ, మారుతి నగర్, మోహన్ నగర్ విలేజ్ అలాగే వివిధ కాలనీలలో డ్రైనేజ్ సమస్యలు ఎక్కువగా నెలకొన్నాయని తెలియజేశారు.కాలనీలలో పాత డ్రైనేజీ లైన్ కావడం వల్ల నిరంతరం డ్రైనేజ్ మురుగు నీరు పొంగి రోడ్లపైన పారుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ జిఎం బలరామ్ కు,ఏఈ శ్రవంతి రెడ్డికి తెలియజేశారు. వెంటనే ప్రజల అవసరాల మేరకు నూతన డ్రైనేజ్ లైన్ ఏర్పాటు చేయించాలని కోరడం జరిగింది.కాలనీలలో నూతన డ్రైనేజ్ లైన్ ల కోసం గుంతలు తవ్వేసి డ్రైనేజ్ లైన్ పనులు పూర్తవగానే సిసి ప్యాచ్ వర్క్ చేయడం లేదని దానివల్ల ప్రజలు రోడ్లపైన నడవలేకడుతున్నారని అన్నారు.నూతన డ్రైనేజ్ లైన్ పనులు అయిపోయిన వెంటనే రోడ్లు మరమ్మత్తులు చేసేలా చూడాలని వారిని కోరడం జరిగింది.కొత్తపేట డివిజన్ పరిధిలో చాలా కాలనీలలో డ్రైనేజ్ మ్యాన్ హోల్స్ అన్ని పడైపోయాయని వాటి వల్ల మురుగు నీరు అంత భూమిలో ఇంకిపోయి బోరు బావి నీటిలో కలుషితం అవుతుందని దాని వల్ల ప్రజలు అనారోగ్య బారిన పడి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.వెంటనే మురుగు నీటి సమస్యలు లేకుండా చూడాలని డ్రైనేజ్ మ్యాన్ హోల్స్ అన్ని మరమ్మత్తులు చేయించాలని కోరారు. వారు వెంటనే స్పందించి కొత్తపేట డివిజన్ పరిధిలో ఉన్నటువంటి డ్రైనేజ్ సమస్యలన్నీ పరిశీలించి పరిష్కరిస్తామని జలమండలి జిఎం బలరాం గారు తెలియజేశారు.



# కన్హా లో కేంద్ర మంత్రి నితిన్ గట్కారి..






**ప్రజావినికిడి,(నందిగామ):** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హా శాంతి వనం లో బయో చార్కోల్ సెంటర్ ను ప్రారంభించారు.కేంద్ర మంత్రి నితిన్ గట్కారి..నితిన్ ఘట్కారి తో పాటు కిషన్ రెడ్డి,డీకే అరుణ,మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,శ్రీధర్ బాబు,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. బయో చార్కోల్ పంటకు బలాన్ని చేకూర్చి అధిక దిగుబడిని ఇస్తుందని రామచంద్ర మిషన్ అధ్యక్షులు కమలేష్ పటేల్ (దాజీ ) అన్నారు.రైతులకు బయో చార్కోల్ ను తయారు చేసే విధానాన్ని ఇక్కడ ట్రేయినింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## కన్హా శాంతి వనంకు విచ్చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి  కిషన్ రెడ్డి

# స్వాగతించిన శ్రీవర్ధన్ రెడ్డి అందే బాబయ్య..





ప్రజావినికిడి,(షాద్ నగర్):షాద్ నగర్ నియోజకవర్గం లో కన్హా శాంతి వనం లో నిర్వహిస్తున్న బయోచార్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన బిజెపి కేంద్ర మంత్రివర్యులు నితిన్ గడ్కరి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి, ఎంపీ డీకే అరుణ, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ తో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య ఘనంగా స్వాగతించారు. వారితో పాటు పి.విష్ణువర్ధన్ రెడ్డి, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్,అంజన్ కుమార్ గౌడ్,భూపాల చారి,వెంకటేష్ గుప్త,మనోహర్ రెడ్డి, యువ మోర్చా కార్యదర్శి ప్యాట అశోక్,విజయ్ కుమార్,అరవింద్ చారి,మల్చలం రాము, సుధాకర్ అప్ప, మహేందర్ రెడ్డి, శివలింగం,ప్రశాంత్ , గోవర్ధన్ రెడ్డి,తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ గోశాల గోవులకు 36 కట్టలు వరిగడ్డి అందజేత..

### దేవునిపల్లి గ్రామానికి చెందిన చేగురి భాస్కర్ గౌడ్...




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్మున్సిపాలిటీ పరిధిలో సోలిపూర్ చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీకృష్ణ గోశాలలో గోవులకు సంరక్షణ కోసం మాజీ 6వ వార్డు కౌన్సిలర్ లతాశ్రీ శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో 36 కట్టలు వరిగడ్డి దానం చేయడం జరిగింది. అదేవిధంగా ప్రతిసారి అందిస్తామని వెల్లడించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గో రక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.మా వంతుగా ఎల్లప్పుడూ దేవాలయంకు సహాయ సహకారాలు ఉంటాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యుడు సింగపాగ లక్ష్మయ్య,దేవాలయ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిన్మార్ మల్లన్నను కలిసిన షాద్ నగర్ బీసీ నేతలు

### త్వరలో తిన్మార్ మల్లన్న షాద్ నగర్ రాక




**ప్రజావినికిడి,(షాద్ నగర్):** సోమవారం రోజు క్యూ న్యూస్ కార్యాలయంలో బీసీ ఉద్యమ పోరాట స్ఫూర్తి ఎంఎల్సీ తిన్మార్ మల్లన్న ని బీసీ సేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో బీసీలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న రాజకీయ వైఖరులు, అన్యాయాలు, అభివృద్ధిలో బీసీలకు తక్కువ ప్రాధాన్యం వంటి కీలక అంశాలపై ముక్త కంఠంతో చర్చ జరగింది. ఈ నేపథ్యంలో బీసీ పొలిటికల్ జేఏసి కోఆర్డినేషన్ చైర్మన్ హరిశంకర్ గౌడ్,బీసీ జేఏసి నాయకుడు మదర్ నర్సయ్య, రంగారెడ్డి జిల్లా బీసీ సేన ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్,యువత అధ్యక్షులు దేశమోని శివ ముదిరాజ్,షాద్‌నగర్ అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్ర శేఖర్ అప్ప బల్వీర్ సింగ్ తిన్మార్ మల్లన్న తో మాట్లాడుతూ,షాద్ నగర్ బలంగా బీసీ ఉద్యమం పెరుగుతుందన్న అన్న బీసీ ల దగ్గరకు వెళ్లి మాట్లాడుతున్నాం స్పందన చాలా బాగుంది బీసీలు సహనం కోల్పోతున్నారు. రాజకీయాల్లో మన స్థానాన్ని మనమే పోరాడి సాధించుకోవాలి. కోరికలతో కాదు, పోరాటంతో మాత్రమే బీసీ రాజ్యం వస్తుంది. అని అన్నారు తిన్మార్ మల్లన్న కూడా ధైర్యంగా స్పందిస్తూ మీరు నిజమైన బీసీ సైనికులు. మీరు చేస్తున్న పోరాటం చూస్తుంటే గర్వంగా ఉంది. ఎప్పుడు,ఎక్కడ మీకు అండగా ఉండాలో చెప్పండి. మీరు మీటింగ్ ఏర్పాటు చెయ్యండి తప్పకుండా వస్తాను. ఇక మీదట మన వర్గాన్ని చైతన్యం చేసి, రాజకీయ శక్తిగా నిలబెడదాం. బీసీల రాజ్యం మనం సాధించాల్సిందే..! అంటూ ఉత్సాహాన్నిచ్చారు. కచ్చితంగ షాద్ నగర్ త్వరలోనే మీటింగ్ ఏర్పాటు చేసి తిన్మార్ మల్లన్న ని పిలిపిస్తామని వారు అన్నారు.

## బీరప్ప స్వామి కామారాతి దేవి ప్రాణప్రతిష్ట కల్యాణ మహోత్సవం..

**హాజరైన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సి నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జైపాల్ యాదవ్,ఎమ్మెల్సి ఎగ్గే మాలేషం..**

**పాల్గొన సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్ బీఆర్ఎస్ నాయకులు..**

**ప్రత్యేకంగా ఆహ్వానించి సన్మానించిన మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ..**



**ప్రజావినికిడి,(కొత్తూరు):**
రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం లోని ఎస్బిపల్లి (శేరిగూడ భద్రాయిపల్లి) గ్రామం లో బీరప్ప స్వామి కామరాతి దేవి ప్రాణప్రతిష్ట కల్యాణ మహోత్సవం సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ ప్రత్యేక ఆహ్వాన మేరకు హాజరై బీరప్ప స్వామి కామరాతి దేవి ప్రాణప్రతిష్ట కల్యాణ మహోత్సవం పాల్గొన్నారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్సి నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,జైపాల్ యాదవ్,ఎమ్మెల్సి ఎగ్గే మల్లేశం,మాజీ జడ్పి చైర్మన్ అనితా రెడ్డి,కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఎమ్మెన్ శ్రీలత సత్యనారాయణ ముఖ్య అతిధులకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి,కొత్తూరు మున్సిపల్ చైర్మన్ బాతుక లావణ్య దేవేందర్,వైస్ చైర్మన్ డోలి రవీందర్,బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్స్,మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపిటిసిలు బుచ్చిగూడ వెంకట్ రెడ్డి,జిల్లెల వెంకట్ రెడ్డి,మాదరం నర్సిములు గౌడ్,జె శ్రీనివాస్ గౌడ్,కోస్గి శ్రీనివాస్,సోమ్లా నాయక్,రాజేందర్ గౌడ్,కట్న రవీందర్, అజయ్ నాయక్,గొర్లపల్లి అశోక్,మామిళ విట్టల్, జెట్ట కుమార్,వనం బాలరాజు,తీగపూర్ రమేష్,బాలయ్య, గూడూరు సత్తయ్య, గోవింద్ అశోక్,బండి రాజు,మెండే క్రిష్ణ, పెంటనోళ్ల యాదగిరి,కట్న శ్రీశైలం,జూపల్లి శంకర్, చెట్ల నర్సిములు, యుగేందర్,జంగిలి కుమార్,ఈదులపల్లి నర్సిములు,జూపల్లి శంకర్,కడాల శ్రీశైలం,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి -రీజనల్ రింగ్ రోడ్లు, రేడియల్ రోడ్లకు సహకరించాలని విజ్ఞప్తి

హైదరాబాద్ **ప్రజావినికిడి:**
బేగంపేట విమానాశ్రయంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్ల నిర్మాణాల అంశాలపై గడ్కరీతో సిఎం చర్చించారు. ఇప్పటికే టెండర్లను ఆహ్వానించిన రీజనల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్)ఉత్తర భాగానికి వీలయినంత త్వరగా ఫైనాన్షియల్, కేబినెట్ ఆమోదం తెలుపాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రిని కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగంతో పాటు దక్షిణ భాగాన్ని ఏకకాలంలో పూర్తి చేసేందుకు సహకరించాలన్నారు.
ఎన్ హెచ్ 765 లోని హైదరాబాద్,- శ్రీశైలం సెక్షన్ కు సంబంధించి మన్ననూర్ నుంచి శ్రీశైలం వరకు ఎలివేటెడ్ కారిడార్ మంజూరు చేయాలని, హైదరాబాద్ %-%అమరావతి గ్రీన్ ఫీల్ ఎక్స్ ప్రెస్ వే ను వీలైనంత త్వరగామంజూరు చేయాలయని విజ్ఞప్తి చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్), రీజనల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్) లను కలుపుతూ రేడియల్ రోడ్ల అభివృద్ధి ఆవశ్యకతను కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీకి



ముఖ్యమంత్రి వివరించారు. హైదరాబాద్- - డిండి- మన్ననూర్, హైదరాబాద్- %-%మంచిర్యాల గ్రీన్ ఫీల్ హైవే, ఓఆర్ఆర్ నుంచి మన్నెగూడ వరకు రేడియల్ రోడ్ అభివృద్ధి పనులకు సంబంధించి వెంటనే మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. సిఎం వెంట కేంద్ర మంత్రి గడ్కరీతో భేటీలో పాల్గొన్న వారిలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఎంపీలు మల్లు రవి, ఎం.అనిల్ కుమార్ యాదవ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

# గుండెను భద్రంగా కాపాడుకుందాం

**- గుండె చికిత్సల్లో పురోగతి - ఆధునాతన పరికరాలతో ప్రత్యేక చికిత్స**

**మే 5హైదరాబాద్ ప్రజావినికిడి:**

గుండె చికిత్సల్లో గతంతో పోలిస్తే ఎన్నో పురోగతులు సాధించబడ్డాయి. ఇప్పుడు, కేవలం ప్రాణాలు నిలబెట్టడమే కాకుండా, గుండె పనితీరు దీర్ఘకాలంగా సక్రమంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నారు.ఒకప్పటి గుండె చికిత్సలు అప్పటికప్పుడు ప్రాణాలు నిలబట్టడమే ధ్యేయంగా సాగేవి. కానీ ఇప్పుడు, కొన్ని దశాబ్దాల పాటు గుండె సమర్థంగా పని చేయడమే లక్ష్యంగా చికిత్సలు సాగుతున్నాయి. కాలానుగుణంగా గుండె చికిత్సలో సాధించిన ప్రగతి, ప్రతిభల గురించీ, హృద్రోగాల పట్ల అవగాహన పెంచుకోవలసిన అవసరం గురించీ సీనియర్ కార్డియోథొరాసిక్ అండ్ హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్, స్టార్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ గోపీచంద్ మన్నం ఏమంటున్నారో తెలుసుకుందాం
ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు గుండె చికిత్సల్లో ఎంతో పురోభివృద్ధిని సాధించాం. చికిత్సల్లో, నైపుణ్యాల్లో ఎంతో పరిణతి పొందాం! ఒకప్పుడు బైపాస్ సర్జరీ అనగానే, వైద్యుల గుండెలు గుబగుబలాడే పరిస్థితి. పరికరాలను కొనే స్థోమత లేక రక్తంలో ఆక్సిజన్, కార్బన్‌డయాక్సైడ్, ఆమ్లం ఏ మోతాదుల్లో ఉన్నాయో తెలుసుకోకుండా, సర్జరీకి పూనుకున్న సందర్భాలు లేకపోలేదు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. బైపాస్ సర్జరీతో పాటు, ఒకటికి, రెండు, మూడు కవాటాలు మార్చడం, బృహద్ధమని, జఠరిక చికిత్సలు ఎంతో సరళతరమైపోయాయి. గుండె తీసి కృత్రిమ గుండెను అమర్చగలిగేంతగా గుండె చికిత్సల్లో పరిణతి సాధించాం! ఉదాహరణకు ఎటువంటి రుగ్మతలు లేకుండా, గుండె రక్తనాళాల్లో మూడు అవరోధాలు ఏర్పడిన వ్యక్తిని, కేవలం ఐదు శాతం ముప్పుతో, ఆ సమస్య నుంచి బయటకు తీసుకురాగలిగే పరిస్థితికి చేరుకున్నాం.

### ఆధునాతన పరికరాలతో

గుండె సర్జరీ విజయం, గుండె పంపింగ్ మీదే ఆధారపడి ఉంటుంది. పంపింగ్ సామర్థ్యం 65 శాతం ఉన్నప్పుడు చక్కని ఫలితాలు సాధించవచ్చు. కానీ అంతకంటే తక్కువగా 35% పంపింగ్ సామర్థ్యం ఉన్నప్పుడు బెలూన్ పంప్ ఆసరాతో గుండెకు దన్నును పెంచే దశను అందుకున్నాం. అయితే పంపింగ్ సామర్థ్యం వెనకున్న కారణాన్ని కనిపెట్టి, దాన్ని సరిదిద్దే స్థాయికి ఇప్పుడు చేరుకోగలిగాం. రక్తప్రసరణ లోపం వల్ల గుండె మీద మచ్చ ఏర్పడినప్పుడు కూడా పంపింగ్ సామర్థ్యం దెబ్బతింటుంది. ఈ సమస్యను ఎమ్మారైలో పసిగట్టి, సరిదిద్దడం ద్వారా, బెలూన్ పంప్ ఉపయోగించే అవసరం లేకుండా, 2 నుంచి ఐదు శాతం ముప్పుతో నేడు గుండెకు చికిత్స చేయగలుగుతున్నాం.
గుండె గదులకు మరమ్మతు చేసి గుండె సామర్థ్యాన్ని కూడా పెంచగలుగుతున్నాం. గుండె కొట్టుకునే క్రమంలో అవతకవకలు ఉన్నప్పుడు, ఆ సమస్యను సరిదిద్దే 'కార్డియోవెర్టర్ డిఫిబ్రిలేటర్' పరికరాలు కూడా ఇప్పుడు అందుబాటులోకొచ్చాయి. అలాగే మునుపు వాడుకలో ఉన్న రక్తకణాలు, ప్లేట్‌లెట్స్ దెబ్బతినే వీలున్న బబుల్ ఆక్సిజనేటర్లకు బదులుగా మరింత సురక్షితమైన మెంబ్రేన్ ఆక్సిజనేటర్లు కూడా నేడు వాడుకలోకొచ్చాయి.

### లక్షణాలు ఉన్నా, లేకున్నా...

వ్యాధిని అర్థం చేసుకునే తీరు మారడంతో, చికిత్స తర్వాత ఆ వ్యాధి తిరగబెట్టకుండా నియంత్రించే మార్గాలను కనిపెట్టగలుగుతున్నాం. సాధారణంగా గుండె చికిత్స తదనంతరం, సమస్య పూర్తిగా పరిష్కారమైపోయిందని నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించేస్తూ ఉంటారు. కానీ ఇది సరికాదు. అప్పటికి సమస్యను సరిదిద్దినా, ముప్పు ఎప్పటికీ పొంచి ఉంటుందని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలి. కాబట్టి గుండెకు ముప్పు తెచ్చిపెట్టే అలవాట్లను మానుకోవాలి. గుండె సమస్య లక్షణాలు ప్రత్యేకంగా ఉండవు. ఛాతీలో అసౌకర్యం, శ్వాస ఇబ్బందిగా మారడం లాంటి లక్షణాలు గుండె సమస్యను చెప్పకనే చెప్తూ ఉంటాయి. అయినా వాటిని వేరొక ఆరోగ్య సమస్యతో ముడిపెట్టేవాళ్లే ఎక్కువ.
'ఆరోగ్యంగానే ఉన్నాను కాబట్టి నాకు గుండె జబ్బు ఎందుకొస్తుంది?' అనే ధీమా కూడా అందర్లో ఉంటోంది. వ్యాధి నిర్థారణ అయినప్పుడు, 'నిన్నటి వరకూ బాగానే ఉన్నాను, ఇంత హఠాత్తుగా గుండె దెబ్బతినడం ఏంటి?' అని ఆశ్చర్యపోయేవాళ్లూ ఉంటారు. కానీ గుండె జబ్బు ఎవరికైనా, ఎప్పుడైనా రావచ్చు. కాబట్టి 40 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ ఎలాంటి లక్షణాలతో పని లేకుండా, ఏడాదికోసారి గుండె పరీక్షలు చేయించుకోవాలి. ముప్పు ఎక్కువగా ఉన్నవాళ్లు 35 ఏళ్ల నుంచే అప్రమత్తంగా ఉండాలి. ఇసిజితోనే గుండెజబ్బును పసిగట్టే వీలుంది. కాబట్టి సరళమైన ఆ పరీక్షతో గుండె ఆరోగ్యాన్ని పరీక్షించుకోవడం అత్యవసరం.

### తక్కువ ఆపరేషన్ ఎక్కువ సామర్థ్యంతో

హార్ట్ లంగ్ యంత్రాన్ని ఉపయోగించకుండానే, గుండె కొట్టుకుంటున్నప్పుడే సర్జరీని ముగించే బైపాస్ చికిత్సా విధానం కూడా అమలవుతోంది. సాధారణంగా గుండె బైపాస్ సర్జరీలో కాలి నుంచి శిరను సేకరించి గుండె దగ్గరి ధమనికి అనుసంధానించి, దాన్ని ధమనిలా ప్రవర్తించమని ఆదేశిస్తూ ఉంటాం. కానీ ఈ క్రమంలో ఆ రక్తనాళం సామర్థ్యం తగ్గిపోయే అవకాశం ఉంటుంది. కాబట్టి ఇప్పుడు ఛాతీ వెనక ఉండే ధమనితో గుండె ధమనిని అనుసంధానించే సర్జరీలు చేస్తున్నాం. ధమనితో శిరను అనుసంధానించడానికి బదులుగా మరొక ధమనినే అనుసంధానించడం వల్ల మన్నిక పెరుగుతుంది. మధుమేహులకు ఛాతీ దగ్గరి ధమనికి బదులుగా, చేతిలోని ధమనిని వినియోగిస్తూ ఉంటాం. అలాగే పెద్ద కోత పెట్టే అవసరం లేకుండా ఎండోస్కోపీ ద్వారా రెండు చిన్న రంధ్రాలతో ధమనిని సేకరిస్తున్నాం. దీంతో కోలుకునే సమయం, నొప్పి, ఇన్‌ఫెక్షన్ అవకాశాలు కూడా తగ్గిపోతున్నాయి. పెరిగే వయసుతో పాటు కవాటాలు కూడా ఇరుకుగా మారి, పూడుకుపోతూ ఉంటాయి. ఇలాంటి సందర్భాల్లో ఈ కవాటాలు చీరుకుపోతూ ఉంటాయి. ఇలాంటప్పుడు కృత్రిమ కవాటాలను అమర్చవలసి వస్తుంది. ఇందుకోసం ఛాతీ ఎముకను కోసే అవసరం లేకుండా, పక్కటెముకల మధ్య ఉన్న జాగా ద్వారా సర్జరీని ముగించే వెలుసుబాట్లు అందుబాటులో ఉన్నాయి. దీంతో రోగి కోలుకునే సమయం తగ్గిపోతోంది. కోత తాలూకు మచ్చలు కూడా ఎబ్బెట్టుగా కనిపించవు. అలాగే కృత్రిమ కావాటాల పరంగా కూడా ఎంతో అభివృద్ధిని సాధించాం
ప్రస్తుతం లోహపు కవాటాలు, కణజాల కవాటాలు వాడుకలోకొచ్చాయి. రెండు లీఫ్స్ కలిగిన లోహపు కవాటాలతో పాటు ఆవు గుండె పైపొరను ఒక కణజాల కవాట పొరగా కుట్టి వాడుకుంటున్నాం. వీటి మీద క్యాల్షియం పేరుకుపోకుండా ఆ పరిస్థితిని నియంత్రించే సాంకేతికతలు కూడా అందుబాటులోకొచ్చాయి. వీటితో గుండె కృత్రిమ కవాటాల ఆయుష్షు 20 ఏళ్లకు పెరిగింది. రెండోసారి, మూడోసారి గుండె సర్జరీలు చేయడం కూడా సులభతరం అయిపోయింది.




### జాగ్రత్తలు తప్పనిసరి

ప్రతి ఒక్కరికీ గుండె జబ్బు ముప్పు ఉంటుంది.
ప్రధానంగా అందరూ ఈ విషయాన్ని గ్రహించాలి
ఛాతీలో ఎలాంటి అసౌకర్యం కలిగినా, అది ఏ కారణం వల్ల తలెత్తినా, గుండె జబ్బుగా, తీవ్రంగానే పరిగణించాలి
దురలవాట్లు, ఒత్తిడి, అస్తవ్యస్థ జీవనశైలి, ఆహారపుటలవాట్లు, కుటుంబ చరిత్ర... వీటితో గుండె దెబ్బతినక ముందే గుండెను క్షేమంగా ఉంచే అలవాట్లు ఏర్పరుచు కోవాలి
వారంలో కనీసం ఐదు రోజులు కనీసం గంట పాటైనా వ్యాయామం చేయాలి
సమతులాహారం తీసుకోవాలి
జవాబుతారీ భాగస్వామిని ఏర్పరుచుకుని, వ్యాయామ ప్రేరణ పొందాలి
40 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ ప్రతి ఏడాదీ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి
గుండెజబ్బుల ముప్పు ఉన్నవాళ్లు 35 ఏళ్ల నుంచే ఆరోగ్య పరీక్షలు మొదలుపెట్టాలి
మధుమేహం, అధిక రక్తపోటులను అదుపులో ఉంచుకోవాలి

### అధిక బరువు తగ్గించుకోవాలి

కుటుంబ చరిత్రలో గుండె జబ్బులున్నవారు, మిగతా వారితో పోలిస్తే ఐదు రెట్లు గుండెజబ్బుల ముప్పును కలిగి ఉంటారు. అధిక రక్తపోటు, మధుమేహం ఉన్నవాళ్లకు గుండె జబ్బుల ముప్పు ఎక్కువ. అలాగే మద్యపానం, ధూమపానం దురలవాట్లు ఉన్న వాళ్లకు కూడా గుండెజబ్బులొచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అలాగే కొందరి కుటుంబాల్లో అధిక కొలెస్ట్రాల్ సమస్య ఉంటుంది. వీళ్లు కూడా



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# తమిళనాడు మత్స్యకారులకు రక్షణ ఇవ్వాలి

## ఇరు దేశాలు ఈ సమస్యపై పరస్పరం చర్చించాలి -ఎక్స్‌లో పోస్ట్ చేసిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

అమరావతి, **మే 5 ప్రజావినికిడి:** భారత మత్స్యకారుల విషయంలో శ్రీలంక ఉదారంగా ఉండాలని, సమస్యలు ఉంటే ఇరు దేశాలు కలిసి చర్చించాలని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఇటీవల బంగాళాఖాతంలో జరిగిన ఐదు వేర్వేరు సంఘటనలలో తమిళనాడుకు చెందిన 24 మంది భారతీయ మత్స్యకారులకు సంబంధించిన సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. భారతదేశం, శ్రీలంక ప్రభుత్వాలు పరస్పర సహకార స్ఫూర్తితో ఈ సమస్యలను పరిష్కరించడానికి నిర్మాణాత్మక చర్చలు చేయడం అత్యవసరమని భావిస్తున్నట్లు- డిప్యూటీ-సీఎం అన్నారు. ఇరువైపులా మత్స్యకారుల భద్రత, గౌరవాన్ని నిలబెట్టడానికి నిరంతర ప్రయత్నాలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. నాగపట్నం జిల్లాకు చెందిన ఈ మత్స్యకారులు సముద్రంలో జరిగిన ఘర్షణల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, గాయపడ్డారని తెలుసుకోవడం బాధాకరం, భారతదేశం.. శ్రీలంక మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాల దృష్ట్యా,



పునరావృతమయ్యే ఈ సంఘటనలను గమనించి, ఈ పునరావృత పరిస్థితులను స్నేహపూర్వకంగా పరిష్కరించాలని విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరుతున్నానని పోస్టు చేశారు. కాగా రాజధాని అమరావతి ప్రపంచస్థాయి, సర్వశ్రేష్ఠ రాజధానిగా నిలుస్తుంది. కేవలం ఆర్కిటెక్చర్, కాంక్రీట్ జంగిల్‌లా కాకుండా... జవాబుదారీతనానికి, న్యాయానికి, ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని మోదీ కలిసి అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతారు. మన యువత ఉద్యోగాల కోసం బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లాంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా... అమరావతే అవకాశాల రాజధానిగా నిలుస్తుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగాలు, జగన్ హయాంలో వారు ఎదుర్కొన్న కష్టాలను ప్రస్తావిస్తూ ఉద్వేగంగా ప్రసంగించారు. అప్పట్లో దివి సీమ తుఫాను వచ్చి అందరి ఆశలు తుడిచిపెట్టినట్లు-... గత ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తు, అమరావతి భవిష్యత్తును తుడిచిపెట్టింది. అమరావతి అంటే పరదాలు, సెక్షన్ 30, సెక్షన్ 144 మాత్రమే గుర్తుకు వచ్చేలా చేసింది. రాజధాని కోసం 34వేల ఎకరాలు ఇచ్చిన 29వేల పైచిలుకు రైతులు గత ఐదేళ్లు నలిగిపోయారు. రోడ్ల మీదకు వచ్చారు. ముళ్ల కంచెల మధ్య కూర్చున్నారు. లాఠీ దెబ్బలు తిన్నారు. కేసులు ఎదుర్కొన్నారు. ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి సమయంలో... తమ కన్నీళ్లు తుడిచే వారు ఉన్నారా... మా కష్టాలు ప్రధాని మోదీకి తెలుస్తాయా అని నన్ను అప్పట్లో అడిగారు. మోదీకి తెలియకుండా ఏదీ ఉండదు... అమరావతే శాశ్వత రాజధానిగా ఉంటు-ందని ఆనాడే మాట ఇచ్చాం. గత ప్రభుత్వం ఈ త్యాగాన్ని అవమానించిందని పవన్ కల్యాణ్ అన్నారు.

# వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం..!

## అకాల వర్షాలపై సమీక్షలో సీఎం చంద్రబాబు

- పిడుగుపాటు బాధిత కుటుంబాలకూ
- వెంటనే నష్టాన్ని అంచనా వేయండి
- పలు జిల్లాలకు ఇంకా వర్షసూచన
- ప్రాణ నష్టం వాటిల్లకుండా చర్యలు
- అధికారులు మానవత్వంతో వ్యవహరించాలి
- సాంకేతికతతో ముందస్తు సూచనలు
- ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సిందే



అమరావతి,, **మే 5 ప్రజావినికిడి:**
అకాల వర్షాలు, ఈదురు గాలులు, వడగళ్లతో పంట నష్టపోయిన రైతులకు మంగళవారం సాయంత్రంలోగా పరిహారం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పంట నష్టాన్ని వెంటనే అంచనా వేసి, నష్టపోయిన ప్రతి రైతుకూ పరిహారం అందేలా చూడాలని స్పష్టం చేశారు. పిడుగుపాటు కారణంగా చనిపోయిన 10 మంది బాధితుల కుటుంబాలకు కూడా తక్షణమే పరిహారం అందించాలన్నారు. రాష్ట్రంలో గత రెండురోజులు కురిసిన అకాలవర్షాలపై సోమవారం అమరావతి సచివాలయంలో వ్యవసాయ, ఉద్యాన, విపత్తుల నిర్వహణ అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. వర్ష ప్రభావిత జిల్లాల్లో పంట, ప్రాణ నష్టం గురించి అధికారులను అడిగి సీఎం వివరాలు తెలుసుకున్నారు. జిల్లాల్లో పరిస్థితులను కలెక్టర్లు వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఇంకా వర్షసూచన ఉన్నందున కలెక్టర్లు, అధికారులు ప్రజల్ని అప్రమత్తం చేయాలని, ప్రాణ నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిడుగులు పడే సమయాల్లో ప్రజల సెల్ ఫోన్లకు హెచ్చరిక సందేశాలు పంపాలన్నారు. సందేశం వెళ్లని పరిస్థితుల్లో దగ్గరగా ఉన్న అధికారులు వెళ్లి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. విపత్తుల సమయాల్లో అధికారులు మానవత్వంతో వ్యవహరించాలన్నారు. పిడుగులు పడి చనిపోయిన పశువులకు కూడా నిబంధనల మేరకు పరిహారం వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. ప్రాథమిక అంచనా ప్రకారం వర్షాలతో రాష్ట్రంలో 2,224హెక్టార్లలో వరి, మొక్కజొన్న దెబ్బతిన్నట్లు అధికారులు సీఎంకు వివరించారుపశ్చిమగోదావరి జిల్లాలో 15 మండలాల్లో 1,033 హెక్టార్లు, నంద్యాల జిల్లాలో 641, కాకినాడ జిల్లాలో 530, శ్రీసత్యసాయి జిల్లాలో 20 హెక్టార్లలో వరి పంటకు నష్టం వాటిల్లినట్లు చెప్పారు. అలాగే అరటి, బొప్పాయి, మామిడి, తదితర ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. కృష్ణా, ఏలూరు, కాకినాడ, ఎన్టీఆర్, తిరుపతి, నంద్యాల, పశ్చిమగోదావరి జిల్లాల్లో మొత్తం 138 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లినట్లు వివరించారు. పిడుగుపాటుకు తిరుపతి జిల్లాలో నలుగురు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో ఇద్దరు చొప్పున, ఏలూరు, నెల్లూరు జిల్లాల్లో ఒక్కొక్కరు మృతి చెందినట్లు చెప్పారు.రబీ సీజన్‌లో 30లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నట్లు పౌర సరఫరాల శాఖ ప్రత్యేక కార్యదర్శి సౌరబ్‌గౌర్ సీఎంకు వివరించారు. ఇప్పటికే 13లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. వర్షాలకు రంగు మారిన ధాన్యం కొనుగోలుకు కూడా చర్యలు తీసుకుంటామని చెప్పారు. దీనిపై చంద్రబాబు మాట్లాడుతూ.. రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయాల్సిందేనని గట్టిగా చెప్పారు. అవసరమైతే కేంద్రంతో మాట్లాడి కొనుగోలుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏ ఒక్క రైతు నుంచి కూడా ధాన్యం కొనలేదన్న మాట రాకూడదని స్పష్టం చేశారు. కాగా, రాబోయే రోజుల్లో కూడా ఆర్టీజీఎసలోని అవేర్ విభాగం, విపత్తు నిర్వహణ సంస్థ నుంచి ఎప్పటికప్పుడు వాతావరణంపై ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తుంటామని చెప్పారు. కలెక్టర్లందరూ ఇందుకు అనుగుణంగా ఆయా జిల్లాల్లో విపత్తు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద మంచి యంత్రాంగం, సాంకేతికత ఉందని, వీటిని సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. వర్షాలకు పలు జిల్లాల్లో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించడంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది చేసిన కృషిని సీఎం అభినందించారు.అకాల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టాన్ని తక్షణమే అంచనా వేయాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పంట నష్టపోయిన రైతులకు రానున్న రోజుల్లో ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా తగిన సూచనలు ఇవ్వాలన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు.

# అన్నదాత సుఖీభవ పథకం కౌలు రైతులకు విస్తరణ

## ప్రతి అర్హులైన రైతు కుటుంబానికి రూ.20,000 ఆర్థిక సాయం

## మూడు విడతల్లో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ

అమరావతి,, **మే 5 ప్రజావినికిడి:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతుల సంక్షేమం దిశగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో భూ యాజమాన్య హక్కు లేకున్నా, ఇతరుల భూములను కౌలుకు తీసుకుని సేద్యం చేస్తున్న కౌలు రైతులకు కూడా ఆర్థిక భరోసా కల్పించాలని సంకల్పించింది. ఇప్పటికే అమలులో ఉన్న 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని కౌలు రైతులకు సైతం వర్తింపజేస్తున్నట్లు ప్రకటించింది. ఈ పథకం కింద అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి ఏటా రూ. 20,000 ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించింది.
ఈ మొత్తాన్ని మూడు విడతలుగా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద అందించే రూ. 6 వేలతో కలిపి ఈ మొత్తం రూ. 20,000 అందజేయనున్నారు. ఈ పథకం కింద అటవీ భూములపై హక్కు పత్రాలు (ఆర్ఓఎఫ్ఆర్) కలిగిన రైతులను కూడా అర్హులుగా గుర్తించనున్నారు.



ఈ పథకం అమలు కోసం క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖల సహాయకులు, తహసీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు తమ పరిధిలోని కౌలు రైతులు, ఆర్ఓఎఫ్ఆర్ రైతుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హుల జాబితాలను సిద్ధం చేయాలని సూచించింది. ఇలా ధ్రువీకరించిన జాబితాలను మే 20వ తేదీలోగా 'అన్నదాత సుఖీభవ' అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని స్పష్టం చేసింది. ఈ పథకం అమలులో కుటుంబాన్ని (భర్త, భార్య, మైనర్ పిల్లలు) ఒక యూనిట్‌గా పరిగణిస్తారు. కుటుంబంలోని పిల్లలకు వివాహమైతే వారిని ప్రత్యేక యూనిట్‌గా గుర్తిస్తారు. వ్యవసాయం, ఉద్యాన పంటలు, పట్టు పరిశ్రమకు సంబంధించిన పంటలు సాగు చేసే వారందరికీ ఈ పథకం వర్తిస్తుంది.
అయితే, ఈ పథకానికి కొన్ని వర్గాలను మినహాయిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్నవారు, గతంలో లేదా ప్రస్తుతం రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారు, ప్రభుత్వ ఉద్యోగులు, వైద్యులు, ఇంజనీర్లు, న్యాయవాదులు, చార్టర్డ్ అకౌంటెంట్లు, ఆర్కిటెక్టులు వంటి వృత్తి నిపుణులు, గత ఆర్థిక సంవత్సరంలో ఆదాయపు పన్ను చెల్లించిన వారు ఈ పథకానికి అర్హులు కారని ప్రభుత్వం తేల్చి చెప్పింది.

# దెబ్బతిన్న పంటలను పరిశీలించండి

## రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి

## వైకాపా శ్రేణులకు జగన్ సూచన



అమరావతి, , **మే 5 ప్రజావినికిడి:**
:రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి.. చేతికి వచ్చిన ఎన్నో పంటలు దెబ్బతినడంతో.. రైతులు గగ్గోలు పెడుతున్నారు.. ఈ క్రమంలో రీజినల్ కో-ఆర్డినేటర్లు, పార్టీ ముఖ్య నేతలతో భారీ వర్షాలపై మాజీ సీఎం వైఎస్ జగన్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సందర్భంగా పార్టీ నేతలకు కీలక ఆదేశాలు జారీ చేశారు.. అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా రాష్ట్రంలో పలుచోట్ల ధాన్యం తడిసిపోవడంతో పాటు అనేక ఉద్యానవన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించాలని స్పష్టం చేశారు..ఇక, రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వైసీపీ నేతలకు సూచించారు. కష్టకాలంలో ఉన్న రైతులకు అండగా నిలవాలి. వర్షాలు కురుస్తాయన్న సమాచారం ముందస్తుగానే ఉన్నప్పటికీ కల్లాల్లో పొలాల్లో రైతుల వద్దనున్న ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో తీవ్ర నిర్లక్ష్యం కనిపించిందని విమర్శించారు.. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం నిస్తేజంలో ఉంది . ఖరీఫ్‌లో ప్రతికూల వాతావరణం, కనీస మద్దతు ధరలు లభించక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రబీ సీజన్‌లో కూడా కష్టాలు పడుతున్నారని తెలిపారు.. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు సహా పలు చోట్ల ప్రభుత్వం ధాన్యాన్ని సరిగ్గా సేకరించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వైఎస్ జగన్ ఆవేదన వ్యక్తం చేశారు

# వర్రా అరెస్ట్‌పై తప్పుడు అఫిడవిట్లు

## పోలీసులకు హైకోర్టు అక్షింతలు

విజయవాడ, , **మే 5 ప్రజావినికిడి:**



పోలీస్ అధికారులపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సోషల్ మీడియా యాక్టివిస్ట్ వర్రా రవీందర్‌రెడ్డి కేసులో అరెస్ట్ సమయం, తేదీపై తప్పుడు అఫిడవిట్లు ఇచ్చారని ఫైరయ్యింది. సీసీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు వేసిన అఫిడవిట్లలో సమాచారం తప్పని హైకోర్టు తేల్చింది. 2024 నవంబర్ 8న అరెస్ట్ చేసి 10న చేశామని ఎలా చెప్తారని ప్రశ్నించింది. తాము తీసుకోబోయే చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలని హైకోర్టు సూచించింది. సోషల్ మీడియాలో తమకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టారని కూటమి ప్రభుత్వం గతేడాది నవంబర్‌లో వైఎస్సార్ జిల్లాకు చెందిన వర్రా రవీంద్రారెడ్డిపై అక్రమ కేసులు బనాయించింది. పులివెందుల అర్బన్ పోలీసుస్టేషన్‌లో పుల్లప్పగారి హరి అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. రవీంద్రారెడ్డితో పాటు- అతడికి ఆశ్రయం కల్పించిన కమలాపురం మండలం నల్లింగాయపల్లెకు చెందిన గుర్రంపాటి సుబ్బారెడ్డి అలియాస్ సుబ్బారెడ్డి, ఎర్రగుంట్ల మండలం సున్నపురాళ్లపల్లెకు చెందిన గురజాల ఉదయ్‌కుమార్‌రెడ్డిలు కూడా కారులో ఉండటాన్ని గుర్తించి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే,ఈ అక్రమ కేసులపై విచారణ చేపట్టిన ఏపీ హైకోర్టు ఈ ఏడాది మార్చి నెలలో వర్రా రవీంద్రారెడ్డికి పలు కేసుల్లో బెయిల్ మంజూరు చేసింది.

# రాయలసీమ గడ్డ...నా అడ్డా

## మా జోలికి వస్తూ ఊరుకునేది లేదు -పలు అభివృద్ధి పనులు చేపట్టిన బాలకృష్ణ



శ్రీ సత్యసాయి జిల్లా, , **మే 5 ప్రజావినికిడి:** రాయలసీమ గడ్డ తన అడ్డా అని వైసీపీ నేతలకు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గట్టి వార్నింగ్ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్ అంటూ వైసీపీ నేతలను బాలకృష్ణ హెచ్చరించారు. సోమవారం హిందూపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలకృష్ణ పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హిందూపురం మండలం ఇందిరమ్మ కాలనీలో పేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మీడియాతో మాట్లాడారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు హిందూపురం అంటే రెండో పుట్టినిల్లుగా భావించేవారని నందమూరి బాలకృష్ణ అన్నారు. టీడీపీ అంటే ఒక జవాబుదారి పార్టీగా పేరుగాంచిందని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబు ఒక విజనరీ ఉన్న లీడర్ అని కొనియాడారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది కాకముందే హిందూపురంలో రూ. 50 కోట్ల నిధులతో పనులు చేయించానని గుర్తుచేశారు. హిందూపురంలో శాశ్వత తాగునీటి పథకానికి రూ. 136 కోట్ల నివేదికలు సిద్ధం చేశామని అన్నారు. మున్సిపాలిటీలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుస్తామని తెలిపారు. 1984లోనే ఎన్టీఆర్ తూముకుంట వద్ద పారిశ్రామిక వాడ ఏర్పాటు- చేయడం.. హిందూపురం ప్రజలు మర్చిపోలేనిదని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. పలు అభివృద్ధి కార్యక్రకమాల్లో మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో కలిసి పాల్గొన్న బాలకృష్ణ.. టేకులోడులోని ఎంజేపీ రెసిడెన్షియల్ స్కూల్‌లో డైనింగ్ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు.. ఇందిరమ్మ కాలనీలో గతంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలకు స్వాధీన పత్రాలను మంత్రి అనగానితో కలిసి పంపిణీ చేశారు.. మొత్తం 237 మంది లబ్దిదారులకు స్వాధీన పత్రాలు అందజేశారు.. ఇక, ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ.. టీ-డీపీ కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్ అంటూ పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. రాయలసీమ గడ్డ.. నా అడ్డా.. అని పేర్కొన్నారు..

# పెన్షన్ల పంపిణీలో అన్ని జాగ్రత్తలు: మంత్రి



అమరావతి, , **మే 5 ప్రజావినికిడి:** : పింఛను పంపిణీలో అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు- ఏపీ సమాచారశాఖ మంత్రి పార్థసారథి తెలిపారు. లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా పింఛను అందించే బాధ్యత అధికారులదేనని చెప్పారు. అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాల పంపిణీలో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. అకాల వర్షాలు, పంట నష్టంపై సీఎం సమీక్ష నిర్వహించారని, కొన్ని చోట్ల ధాన్యం తడిసినట్లు- కలెక్టర్లు సీఎం దృష్టికి తీసుకెళ్లారని చెప్పారు. రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఏ రైతూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ధాన్యం ఎలా ఉన్నా ప్రభుత్వమే వాటిని కొనుగోలు చేస్తుంది. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని పార్థసారథి తెలిపారు.

# హరిహర వీరమల్లు షూటింగ్ బిజీలో పవన్ కళ్యాణ్



,
హరి హర వీరమల్లు'ను ముగించేందుకు కథానాయకుడు పవన్ కల్యాణ్ రంగంలోకి దిగారు. ఆయన –టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రం ఇప్పటికే ముగింపు దశకు చేరుకోగా.. ఆఖరి షెడ్యూల్ కోసం పవన్ ఆదివారం సెట్లోకి అడుగు పెట్టారు. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా సిద్ధం చేసిన సెట్లో దర్శకుడు జ్యోతికృష్ణ నేతృత్వంలో రెండు రోజుల పాటు– ఈ చిత్రీకరణ కొనసాగనుంది. దీనిలో భాగంగా పవన్‌పై కీలక సన్నివేశాలు చిత్రీకరించి.. 6వ తేదీతో సినిమాకి గుమ్మడికాయ కొట్టనున్నారు. ఆ వెంటనే చిత్రబృందం కొత్త విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనుంది. 17వ శతాబ్దం నాటి మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో జరిగే ఆసక్తికర కథాంశంతో రూపొందుతున్న చిత్రమిది. పవన్ ఇందులో చారిత్రక యోధుడిగా మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుండగా.. తొలి భాగం 'హరి హర వీరమల్లు: పార్ట్ 1– స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. ఇందులో నిధి అగర్వాల్ (కర ఆగశసూశ) కథానాయికగా నటిస్తుండగా.. బాబీ దేవోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి దర్శకత్వం: క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ, సంగీతం: ఎం.ఎం.కీరవాణి, ఛాయాగ్రహణం: మనోజ్ పరమహంస, జ్ఞానశేఖర్ వీఎస్. నిర్మాత: ఎ.దయాకర్ రావు, సమర్పణ: ఎ.ఎం.రత్నం.

# బన్నీ-అట్లీ సినిమాపై పెరుగుతున్న అంచనాలు




పాన్ ఇండియా లెవెల్ లో తెలుగు హీరోలు తీస్తున్న సినిమాలు చిత్రసీమను షేక్ చేస్తున్నాయి. హాలీవుడ్ లెవెల్ యాక్షన్ హంగులు ఉన్న భారీ సెట్టింగ్స్, ఇలా ఎన్నెన్నో సినిమాలు ఇండియన్ సినిమా దగ్గర నుంచి వస్తున్నాయి. ఇక అలా ఇండియన్ సినిమా నుంచి రీసెంట్‌గా ఇంటర్నేషనల్ లెవెల్లో అనౌన్స్ అయిన సినిమా ఏదైనా ఉంది అంటే.. అది ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో వస్తున్న మూవీ అని చెప్పవచ్చు. కాగా ఈ చిత్రం అనౌన్స్ చేసినపుడే అందులో విజువల్స్ చూసి హాలీవుడ్ లెవల్లో ప్లాన్ చేస్తున్నట్టు– అర్థం అవుతుంది. అయితే ఈ మూవీలో బన్ని మొత్తం మూడు పాత్రలు పోషించననున్నాని తెలుస్తోంది. ఇందుకోసం చాలా కసరత్తులు చేస్తున్నాడట. ఇక ఈ సినిమాతో విజువల్ ఎఫెక్ట్స్ పరంగా ఆడియెన్స్‌ని ఖచ్చితంగా మరో లోకం లోకి తీసుకెళ్ళడానికి బన్నీ ఇంకా అట్లీ– ఇద్దరు గట్టిగా ప్లాన్ చేస్తున్నారట. ఇదిలా ఉంటే ఈ రెంజ్ మూవీ కోసం యాక్టర్స్‌ని ఎంచుకోవడం ఒక్కింత కష్టం అనే చెప్పాలి. ఎందుకంటే ప్రతి ఒక్క పాత్ర చాలా ముఖ్యం. అందుకే ఇప్పటిక వరకు ఈ మూవీలో నటనటు–ల గురించి ఎలాంటి అప్ డేట్‌లు రావడంలేదు. కానీ తాజాగా ఈ సినిమాలో ఓ స్పెషల్ రోల్‌ను డిజైన్ చేస్తున్నట్లు– తెలుస్తోంది. ఈ పాత్రలో ఓ బాలీవుడ్ హీరోని తీసుకునే ఆలోచనలో మూవీ టీ–ం ఉన్నట్లు– సమాచారం. మరి ఆ హీరో ఎవరు అనేది చూడాలి. ప్రజంట్ టాలీవుడ్ బారీ చిత్రాల్లో ఒక్కరైనా బాలీవుడ్ యాక్టర్స్ కచ్చితంగా ఉంటున్నారు. మరి ఈ మూవీలో ఎవరు రాబోతున్నారు చూడాలి.

# ఊరమాస్ లుక్‌లో సుహాస్




నటుడు సుహాస్ ఈ నడుమ మంచి కంటెంట్ ఉన్న సినిమాలను ఎంచుకుంటున్నాడు. తాజాగా ఆయన నటిస్తున్న మూవీ మండాడి. కోలీవుడ్ నటుడు సూరితో కలిసి ఈ సినిమా చేస్తున్నాడు. తమిళ డైరెక్టర్ మతిమారన్ ఈ మూవీని తెరకెక్కిస్తున్నాడు. తాజాగా మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇందులో సుహాస్ ఊరమాస్ లుక్ లో వైల్డ్ గా కనిపిస్తున్నాడు. గడ్డం, పొడవాటి జుట్టు–తో రగ్డ్ లుక్ లో ఉన్నాడు. పైగా టీ–షర్టు, లుంగీలో కనిపిస్తున్నాడు. ఇది విలేజ్ స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో వస్తున్నట్టు– తెలుస్తోంది. టీ–షర్టు మీద టీ– సునామీ రైడర్స్ అని రాసి ఉంది. ఇదేదో కబడ్డి ఆట నేపథ్యంలో సాగుతున్నట్టు– ఉంది. ఇంకో పోస్టర్ లో సూరి, సుహాస్ సముద్రంపై పడవల్లో సీరియస్ లుక్ లో కనిపిస్తున్నారు. ఈ రెండు లుక్స్ ఇప్పుడు చర్చనీయాంశం అవుతున్నాయి. సుహాస్ ఇలాంటి సీరియస్ లుక్ లో ఇప్పటి వరకు కనిపించలేదు. ఇంత రగ్డ్ లుక్ తో కనిపిస్తుండటంతో ఈ మూవీపై ఒక్కసారిగా హైప్ పెరుగుతోంది. ఇప్పటి వరకు ఈ సినిమా గురించి టాలీవుడ్ లో పెద్దగా తెలియదు. కానీ ఈ ఒక్క పోస్టర్ తోనే టాలీవుడ్ అ–టె–న్షన్ మొత్తం తనవైపు మళ్లించుకున్నాడు సుహాస్. మంచి కథలు ఎంచుకునే ఈ హీరో.. ఈ మండాడిలో ఇంకెలా ఉంటాడో అని అంతా వెయిట్ చేస్తున్నారు.



# నానితో నటించడానికి నో చెప్పిన రష్మిక

హీరోల కెరీర్ విషయంలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. దానికి బిగ్ ఎగ్జాంపుల్ హీరో నాని.. ముందు అసిస్టెంట్ డైరెక్టర్ గా వర్క్ చేసి 'అష్టాచమ్మా' సినిమాతో తెలుగు ఇండస్ట్రీ లో హీరోగా ఎంట్రీ ఇచ్చారు. కానీ నాని హీరోగా ట్రై చేస్తున్నా సమయంలో చాలా అవమానాలు ఎదుర్కొన్నారట . నువ్వు ఇండస్ట్రీలోకి సెట్ కావు.. నీ ఫేస్ కి అంత సీన్ లేదు ..ఇలా రకరకాలుగా మాట్లాడారట. అంతేకాదు నాని ఇండస్ట్రీలో హీరోగా సెటిల్ అయ్యి, హిట్స్ కొట్టిన తర్వాత కూడా చాలామంది హీరోయిన్లు ఆయన తో నటించాడిని నిరాకరించారట. ఇక ఓ హీరోయిన్ అయితే నానికి ఏకంగా మూడు సార్లు రిజెక్ట్ చేసిందట.

ఇంతకి ఆ హీరోయిన్ మరెవరో కాదు..రష్మిక మందన్నా. హా.. నేషనల్ క్రష్ గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న రష్మిక నాని తో మూడుసార్లు సినిమా చేసే అవకాశం దక్కించుకుందట. కానీ మూడు సార్లు ఆమె ఆ సినిమా రిజెక్ట్ చేసిందట. ఇందులో ఎంత వరకు నిజం ఉందో తెలియదు కానీ, సోషల్ మీడియాలో ఈ న్యూస్ బాగా వైరల్ అవుతోంది. ఇప్పుడు కనుక చూసుకుంటే నాని రష్మికకు మించిన స్థాయిలోనే క్రేజీ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు. రీసెంట్‌గా 'హిట్ 3' మూవీతో నాని పేరు ఇండస్ట్రీలో మారుమ్రోగిపోతుంది. ఇది అందరికి సాధ్యం కాదు. కానీ నాని తన ట్యాలెంట్ తో సాదించుకున్నాడు. ఇప్పుడు నాని తో మూవీ అంటే ఏ హీరోయిన్ రిజక్ట్ చేసే ఛాన్స్ కూడా లేదు.

# స్టార్ బ్యూటీల సరసన మానుషీ చిల్లర్



వైఆర్ ఎఫ్ స్పై యూనివర్స్ లో భాగంగా తొలి మహిళా గుఢాచర్య చిత్రం ఆల్ఫా ఆన్ సెట్స్ లో ఉన్న సంగతి తెలిసిందే. అలియాభట్ , శర్వారీ వాఘ్ ప్రధాన పాత్రల్లో శివ్ రావెల్ ప్రతిష్టాత్మకంగా తెరకె క్కిస్తున్నారు. మునుపెన్నడు చూడని భారీ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందుతుంది. వైఎర్ ఎఫ్ బ్యానర్ ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుంది. అలియా, శర్వారీ వాఘ్ సాహసోపేతమైన సన్నివేశాలతో అలరించడ ఖాయమంటూ ఇప్పటికే పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది.రియలిస్టిక్ ఎక్స్ పీరియన్స్ అందించడం కోసం నటీమణులిద్దరు ఎక్కడా రాజీపడకుండా నటిస్తున్నారు. ఈ సినిమాకు హాలీవుడ్ స్టంట్ మాస్టర్లు పనిచేస్తున్నారు. అయితే ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో తాజాగా మానుషీ చిల్లర్ కూడా భాగమైంది. అమ్మడు ఇందులో ఓకీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. దీంతో మానుషీ పాత్ర ఎలా ఉంటుందన్నది ఆసక్తికరంగా మారింది. అలియా, శార్వరీ పాత్రలపై అంచనాలు పీక్స్ లో ఉన్నాయి.ఇద్దరు పోటా పోటీగా నటిస్తున్నారు. మరి మానుషీ పాత్ర తెరపై కనిపించినంతసేపైనా విజిల్స్ వేయించాలా? ఉంటుందా? అన్నది చూడాలి. ఈ బ్యూటీ టాలీవుడ్ కి సుపరిచితమే. మెగా వారసుడు వరుణ్ తేజ్ హీరోగా నటించిన ఆపరేషన్ వాలైంటైన్ లో హీరోయిన్ గా నటించింది. అదే అమ్మడికి తొలి తెలుగు సినిమా. కానీ ఆ సినిమా అంచనాలు అందుకోవడంలో విఫలమైంది. ఆ తర్వాత మళ్లీ తెలుగులో ఛాన్స్ రాలేదు.ప్రస్తుతం బాలీవుడ్ లో మాత్రం రెండు సినిమాల్లో హీరోయిన్ గా నటిస్తోంది. మాలిక్%–, –%టెహ్రాన్ చిత్రాలు ఆన్ సెట్స్ లో ఉన్నాయి. తాజాగా ఆల్ఫాలో ఛాన్స్ అందుకోవడంతో మానుషీ పేరు బాలీవుడ్ లో జోరుగా మారుమ్రోగుతుంది. బాలీవుడ్ లో మానుషీ కెరీర్ సామ్రాట్ పృధ్వీరాజ్ తో మొదలైన సంగతి తెలిసిందే.

# శ్రీతేజ్ కోలుకోవడం కోసం మా కుటుంబం అంతా ఎదురుచూస్తోంది: అల్లు అరవింద్



అల్లు అర్జున్ సినిమా 'పుష్ప–2' సినిమా విడుదల సందర్భంగా జరిగిన దురదృష్టకర ఘటనలో గాయపడిన చిన్నారి శ్రీతేజ్‌ను సినీ నిర్మాత అల్లు అరవింద్ నేడు పరామర్శించారు. కొన్ని నెలల పాటు ఆసుపత్రిలో చికిత్స పొంది, ఇటీవలే డిశ్చార్జ్ అయిన శ్రీతేజ్... ప్రస్తుతం రీహాబిలిటేషన్ సెంటర్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో అల్లు అరవింద్ స్వయంగా రీహాబ్ సెంటర్‌కు వెళ్లి శ్రీతేజ్‌ను కలిసి, అతడి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అల్లు అరవింద్ మాట్లాడుతూ, శ్రీతేజ్ ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతుండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. "శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని మా కుటుంబం మొత్తం ఎదురుచూస్తోంది. చిన్నారి రోజురోజుకు కోలుకుంటున్నట్లు తెలియడం చాలా సంతోషంగా ఉంది. చికిత్సకు శ్రీతేజ్ బాగా సహకరిస్తున్నాడని వైద్యులు చెప్పారు. త్వరలోనే శ్రీతేజ్ పూర్తిగా కోలుకుని అందరిలాగే సాధారణ జీవితం గడుపుతాడని ఆశిస్తున్నాను" అని అల్లు అరవింద్ అన్నారు. శ్రీతేజ్ వైద్య ఖర్చుల నిమిత్తం ఇప్పటికే అల్లు అర్జున్ రూ. 2 కోట్లు అతని ఖాతాలో జమ చేసిన విషయాన్ని కూడా అరవింద్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ సందర్భంగా అల్లు అరవింద్ తో పాటు మరో నిర్మాత బన్నీ వాసు కూడా ఉన్నారు.'పుష్ప–2' సినిమా విడుదల రోజున హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన ప్రమాదంలో శ్రీతేజ్ తీవ్రంగా గాయపడిన సంగతి విదితమే. నెలల తరబడి ఆసుపత్రిలో చికిత్స పొందిన శ్రీతేజ్, కొద్ది రోజుల క్రితమే డిశ్చార్జ్ అయ్యాడు. అయితే, పూర్తిగా కోలుకోవడానికి మరికొంత సమయం పడుతుందని, అందుకోసమే అతన్ని రీహాబిలిటేషన్ సెంటర్‌కు తరలించినట్లు వైద్యులు గతంలో వెల్లడించారు. అల్లు అరవింద్ తాజా పరామర్శతో శ్రీతేజ్‌కు అల్లు కుటుంబం అండగా నిలుస్తోందని మరోసారి స్పష్టమైంది

# దుల్కర్ సల్మాన్ 40వ సినిమా ప్రారంభం



దుల్కర్ సల్మాన్ హీరోగా, నహాస్ హిదాయత్ దర్శకత్వంలో రూపొందుతున్న ప్రతిష్టాత్మకమైన సినిమా 'ఐ యామ్ గేమ్' తిరువనంతపురంలో గ్రాండ్ పూజతో షూటింగ్ ప్రారంభమైంది. ఈ చిత్రాన్ని దుల్కర్ సల్మానే తన స్వంత బ్యానర్ వేఫారర్ ఫిలమ్స్‌పై నిర్మిస్తున్నారు. పూజ కార్యక్రమానికి ప్రధాన తారాగణం హాజరయ్యారు. అందులో ప్రముఖ నటులు యాంటోని వర్గీస్, తమిళ దర్శక–నటుడు మిస్కిన్ పాల్గొన్నారు. ఈ చిత్రానికి కథను సజీర్ బాబు, ఇస్మాయిల్ అబుబక్కర్, బిలాల్ మొయిదు అందించారు. డైలాగ్ రైటర్స్ గా ఆధర్ష్ సుకుమారన్, షహబాస్ రషీద్ పని చేస్తున్నారు. ఇది దుల్కర్ సల్మాన్‌కు 40వ చిత్రం కావడం విశేషం, అలాగే నహాస్ హిదాయత్ బ్లాక్‌బస్టర్ 'ఆర్‌డిఎక్స్' తర్వాత దర్శకత్వం వహిస్తున్న ప్రాజెక్ట్ కావడం మరో హైలెట్. తిరువనంతపురంలో చిత్రీకరణ మొదటి షెడ్యూల్ కొనసాగుతోంది. ఇది దుల్కర్ ఇప్పటి వరకు చేసిన మలయాళ చిత్రాలలో అత్యంత భారీ బడ్జెట్ చిత్రంగా రూపొందుతోంది. ఇందులో హై–వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు ఉండబోతున్నాయి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613